# ఆగస్టులో 'టెట్'

▶ మొదటి పేజీ తరువాయి

అభ్యర్థులు నష్టపోయారు. 2018లో టెట్ నిర్వహించాల్సి ఉన్నా ఎన్నికలు రావడంతో నిలిచిపోయింది.

**డీఎస్సీలో 20 శాతం వెయిటేజీ**

దీర్ఘకాలంగా టెట్ నిర్వహించకపోవడంతో లక్షల సంఖ్యలో అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. టెట్ మార్కులకు ఉపాధ్యాయ నియామక పరీక్ష (డీఎస్సీ)లో వెయిటేజీ కల్పించడంతోపాటు బీఈడీ, ఎంఈడీ అభ్యర్థులను ఎస్ఏ పోస్టులకు కూడా అర్హులుగా ప్రకటించడంతో గతంలో క్వాలిఫై అయిన వారు సైతం మరోసారి రాసేందుకు సిద్ధమవుతున్నారు. టెట్ మార్కులకు డీఎస్సీలో 20 శాతం మేర వెయిటేజీ ఉన్నందున వీటికి ప్రాధాన్యత ఏర్పడింది. టెట్ ఉత్తీర్ణత సర్టిఫికెట్ చెల్లుబాటు గతంలో ఏడేళ్ల మాత్రమే ఉండగా గతేడాది ఎన్సీటీఈ దీన్ని సవరించి జీవితకాలం చెల్లుతుందని ప్రకటించింది.

**వెబ్‌సైట్‌లో ప్యాట్రన్, సిలబస్**

టెట్ 2021 విధివిధానాలు, సిలబస్‌ను పాఠశాల విద్యాశాఖ గతంలో విడుదల చేసింది. సిలబస్‌ను https://aptet.apcfss.in వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. టెట్‌లో రెండు పేపర్లు (పేపర్ 1, పేపర్ 2) ఉంటాయి. వీటిని 1 ఏ, 1 బీ, 2 ఏ, 2 బీ అని నిర్వహిస్తారు. అభ్యర్థుల అర్హతలకు సంబంధించి ఎన్సీటీఈ మార్పులు చేయడంతో ప్రభుత్వం ఆ మేరకు సవరణలు చేసింది. గతంలో టెట్‌కు



సంబంధించి జారీ చేసిన జీవో 23కు సవరణలు చేస్తూ జీవో 27 విడుదల చేసింది. దీని ప్రకారం అభ్యర్థులకు మేలు చేకూరేలా టెట్ నోటిఫికేషన్లో పొందుపర్చనున్నారు.

**ఎవరెవరు ఏ పరీక్ష రాయాలంటే..**

- రెగ్యులర్ స్కూళ్లలో 1 - 5 తరగతుల్లో టీచర్ పోస్టులకు పేపర్ 1ఏలో అర్హత సాధించాలి.
- దివ్యాంగులు, ఇతర విభిన్న ప్రతిభావంతులు స్పెషల్ స్కూళ్లలో 1 - 5 తరగతులు బోధించాలంటే పేపర్ 1బీలో అర్హత తప్పనిసరి.
- రెగ్యులర్ స్కూళ్లలో 6 - 8, ఆ పై తరగతులు బోధించాలంటే పేపర్ 2ఏలో అర్హత సాధించాలి. అలాగే స్పెషల్ స్కూళ్లలో ఇవే తరగతులకు పేపర్ 2బీలో అర్హత సాధించాల్సి ఉంటుంది.
- టెట్‌లో అర్హత మార్కులు గతంలో మాదిరిగానే ఉండనున్నాయి. జనరల్ అభ్యర్థులకు 60 శాతం, బీసీ అభ్యర్థులకు 50 శాతం, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ, మాజీ సైనికోద్యోగుల పిల్లలు 40 శాతం మార్కులు సాధించాల్సి ఉంటుంది.

## పరీక్ష ప్యాట్రన్ ఇలా..

### పేపర్ 1ఏ, 1 బీ

| పాఠ్యాంశం | ప్రశ్నలు | మార్కులు |
|---|---|---|
| చైల్డ్ డెవలప్‌మెంటు, పెడగాగి | 30 | 30 |
| లాంగ్వేజ్-1 | 30 | 30 |
| లాంగ్వేజ్-2 | 30 | 30 |
| మేథమేటిక్స్ | 30 | 30 |
| ఎన్విరాన్మెంటల్ స్టడీస్ | 30 | 30 |

### పేపర్ 2ఏ

| | | |
|---|---|---|
| చైల్డ్ డెవలప్‌మెంట్ పెడగాగి | 30 | 30 |
| లాంగ్వేజ్ 1 | 30 | 30 |
| లాంగ్వేజ్ 2 (ఇంగ్లిష్) | 30 | 30 |
| మేథమెటిక్స్, సైన్స్, సోషల్‌స్టడీస్, లాంగ్వేజెస్ | 60 | 60 |

### పేపర్ 2బీ

| | | |
|---|---|---|
| చైల్డ్ డెవలప్‌మెంట్ పెడగాగి | 30 | 30 |
| లాంగ్వేజ్ 1 | 30 | 30 |
| లాంగ్వేజ్ 2 (ఇంగ్లిష్) | 30 | 30 |
| డిజేబులిటీ స్పెషలైజేషన్, పెడగాగి | 60 | 60 |

సాక్షి SAKSHI TELUGU DAILY
Thu, 02 June 2022
https://epaper.sakshi.com/c/68387156